స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 83 | మంగళవారం, 11 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 83 | TUESDAY, AUGUST 11, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

- రైతులకు సాగునీటి సమస్యను తీర్చండి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

2 లో..




## 73 లక్షల ఓట్లు హుష్‌కాకి!

తెలంగాణ ముగిసిన 'సర్' ప్రక్రియ | రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు | చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లున్న వారితో పాటు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించనివారూ ఉన్నారు | 94.31 శాతంతో భువనగిరి టాప్.. హైదరాబాద్ లాస్ట్ | రాజధానిలో ఏకంగా 20 లక్షల ఓట్లు జాబితాలో | 17న ముసాయిదా.. లిస్టులో పేరు లేకపోతే మళ్లీ చాన్స్ | అప్పటికీ ఫారాలు, ఆధారాలు ఇవ్వకపోతే ఓటు ఔట్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో దాదాపు 73 లక్షల ఓట్లు గల్లంతు కానున్నాయా!? వీరిలో చనిపోయిన వారు, రెండుచోట్ల ఓట్లు ఉన్నవారితోపాటు ఓటు హక్కు కోసం ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారూ ఉన్నారా!? ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించకపోతే వారి ఓట్లు జాబితా నుంచి పోనున్నాయా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే సమాధానమే వస్తోంది! ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) ముగిసింది. ఎన్నికల ప్రధాన అధికారి సోమవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. వాటి డిజిటైజేషన్ ప్రక్రియ 78.26 (2,64,73,616 మంది) శాతమే పూర్తయింది. మిగిలిన 73,52,832 మంది ఓటర్లకు సంబంధించిన వివరాలను నమోదు చేయలేదు. వీరిని (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితాలో చేర్చారు. అంటే, చనిపోయిన వారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు, ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోనివారు ఉన్నారు. ఒక్క హైదరాబాద్ జిల్లా పరిధిలోనే దాదాపు 20 లక్షల మంది ఈ జాబితాలో ఉండడం గమనార్హం. జిల్లా పరిధిలో 27.89 లక్షల (58.89 శాతం) ఓటర్ల వివరాలు డిజిటలైజ్ చేశారు. 19.46 లక్షల (41.11 శాతం) జాబితాలో చేర్చారు. అలాగే, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో యాదాద్రి భువనగిరి అగ్రస్థానంలో ఉంటే, హైదరాబాద్ చివర్లో ఉంది. భువనగిరిలో 4,59,943 మంది ఓటర్లకు గాను 4,33,773 ఫారాల (94.31 శాతం) డిజిటలైజేషన్ పూర్తయింది. ఆ తర్వాతి స్థానాల్లో జనగాం 91.68 శాతం, మెదక్ 90.53 శాతం, సూర్యాపేట 90.45 శాతం, మహబూబాబాద్ 90.11 శాతం ఉన్నాయి. అతి తక్కువ సంఖ్యలో డిజిటలైజేషన్ పూర్తయిన జిల్లాగా హైదరాబాద్‌లో చివరిస్థానంలో నిలిచింది. ఇక్కడ 47,36,669 మంది ఓటర్లు మిగతా 2లో..






## డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం

వైకాపాలా కాకుండా అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నాం | రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను కఠినంగా అణిచివేస్తాం | కలిదిండి సభలో సిఎం చంద్రబాబు ఉద్ఘాటన

ఏలూరు, (వార్త వేదిక సూర్య):

డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సోమవారం ఏలూరు జిల్లాలోని కలిదిండిలో 'మీ భూమి.. మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే, ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏదే విజయమనిపిస్తోందని తెలిపారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకు పోతున్నామని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పనులు పూర్తి చేసి ఆనందం పడుతుంటే.. గొడధలి పార్టీ ఏం చేస్తుందో చూస్తున్నామని అన్నారు. జగన్ బాబాయ్ వివేకానందరెడ్డిని చంపి, ఆ నేరం తనపై నెట్టి నారాసుర రక్త చరిత్ర అని పేపర్‌లో వేశారని ఆగ్రహించారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని హెచ్చరించారు. ఒకప్పుడు కరెంటు లేని పరిస్థితి నుంచి ఈ రోజు సోలార్ పవర్ తయారు చేసుకునే పరిస్థితికి వచ్చామని తెలిపారు. ఏపీని స్వర్ణాంధ్రగా మార్చే క్రమంలో అడ్డు వచ్చేవారికి సహాయ నిరాకరణ చేయాలన్నారు. ఈ ఏడాది 80వ స్వాతంత్ర్య దినోత్సవ మిగతా 2లో..

## నాగార్జునసాగర్ తీరంలో మహా వరుణయాగం

పూర్ణాహుతిలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు | విజయవిహార్‌లో శాస్త్రోక్తంగా ముగిసిన క్రతువు | వేకువజామునే క్రతువు ప్రారంభించిన ఉత్తమ్ దంపతులు



నాగార్జునసాగర్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ వేదికగా 'మహా వరుణ యాగం' నిర్వహించింది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈ విశిష్ట ఆధ్యాత్మిక క్రతువును చేపట్టారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులు 11 హోమగుండాలతో ఈ మహా యాగాన్ని మిగతా 2లో..





## తెలంగాణ కోసమే బతికిన పెద్ది..

- ప్రజల అభిమానం చూరగొన్న నేత
- నర్సంపేట కాలేజీకి పెద్ది పేరు పెడతాం
- సంతాపసభలో కేటిఆర్ వెల్లడి
- పెద్ది విగ్రహావిష్కరణను అడ్డుకున్న పోలీసులు

నర్సంపేట, (వార్త వేదిక సూర్య):

ఎంతకాలం బతికినం అనేది కాదు.. ఎట్లా బతికినం అనేది ముఖ్యం అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవితమే అందుకు ఉదాహరణ అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభకు హరీశ్‌రావుతో కలిసి హాజరయ్యారు. పెద్ది చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతిమయాత్రకు వేలాది మంది తరలివచ్చారు. లక్షకు పైగా మంది 12గంటల పాటు వర్షం పడుతున్నా ఎక్కడికి వెళ్లకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన ఎలాంటి వ్యక్తో తెలుపడానికి ఇదే నిదర్శమన్నారు. పెద్ది కోరుకున్నట్లు వచ్చే రెండేండ్లలో అధికారంలోకి మిగతా 2లో..

## కర్రెగుట్టల్లో ఎగిరిన జాతీయ జెండా

50ఏళ్ల తర్వాత శాంతి.. అభివృద్ధికి శ్రీకారం | పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం | డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటన

ములుగు, (వార్త వేదిక సూర్య):

ఒకప్పుడు మావోయిస్టుల ప్రధాన స్థావరంగా పేరుగాంచిన తెలంగాణ–ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దులోని కర్రెగుట్ట ఇప్పుడు శాంతి, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం కర్రెగుట్టలో పర్యటించిన ఆయన అక్కడ జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, శాంతికి ప్రతీకగా తెల్ల పావురాలను ఎగురవేశారు. పోలీసు, సీఆర్పీఎఫ్, అటవీ, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించిన డీజీపీ, దశాబ్దాలుగా మావోయిస్టు ప్రభావానికి గురైన ఈ ప్రాంతం ఇప్పుడు అభివృద్ధి బాట పట్టిందన్నారు. మిగతా 2లో..



## కంపించిన కొలంబియా 111 మంది మృతి

వందల మందికి గాయాలు | రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.4 | కుప్పకూలిన భవనాలు | ప్రాణ భయంతో పరుగులు తీసిన జనం

2 లో..





## గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

2030 నాటికి 500 గిగావాట్ల నాన్‌'ఫాసిల్ సామర్థ్యం లక్ష్యం | అమెరికా పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రసిద్ధ యనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్క్లీలోని గోల్డ్‌మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలోని 'ఇండియా ఎనర్జీ ,క్లైమేట్ సెంటర'ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనతో పాటు తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగాన గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన భవిష్యత్ ప్రణాళికలపై లోతుగా చర్చించారు. భారతదేశం నిర్దేశించుకున్న 2030 నాటికి 500 గిగావాట్ల నాన్‌'ఫాసిల్ సామర్థ్యాన్ని అందుకునేందుకు అవసరమైన వ్యూహాలు, తగ్గుతున్న శుద్ధ సాంకేతికత ఖర్చులు తెచ్చిపెడుతున్న నూతన అవకాశాలను ఈ సమావేశంలో పరిశీలించారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక డీకార్బనైజేషన్, మిగతా 2లో..

GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 83
మంగళవారం
11 ఆగస్టు, 2026

# తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేయండి

- రైతులకు సాగునీటి సమస్యను తీర్చండి
- మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తక్షణమే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి రైతుల ఇబ్బందులు తొలగించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు. రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల పంటలు సాగు కాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాల్లో ఉన్న అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్లను నింపి, సుమారు 4 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందాలని, దానికోసం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుంచి మోటర్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎల్‌నినో వల్ల తక్కువ వర్షపాతం, మరోవైపు ప్రాజెక్టుల్లో నీళ్లు లేక రైతులు ఆందోళనలో ఉన్నారు. వానాకాలం పంట సాగుకు సాగునీటి కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు కాగా, ప్రస్తుతం కేవలం 6.9 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉందన్నారు. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరుకు నీటిని నింపి Sఖాఖ Toఱఇ'2లోని ఆయకట్టుకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని లేఖలో కోరారు. గత యాసంగి పంటలో కాళేశ్వరం ప్రాజెక్టులోని రిజర్వాయర్ల ఆయకట్టు పరిధిలో 4 లక్షల ఎకరాలు సాగైన విషయం గుర్తించి, ఈ వానాకాలం పంటకు, అదేవిధంగా వచ్చే యాసంగి పంటకు కూడా సాగునీరు అందేలా కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేశారు.

# బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

- రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది
- స్వయం శక్తితో ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న
- సచివాలయం ఎదురుగా మహనీయుల విగ్రహాలు ఏర్పాటు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో బీసీలతో పాటు అన్ని కులా లకు సమాన అవకాశాలు కల్పించేందుకు రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వా యి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ, చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నా రు. పుట్టుకతోనే చక్రవర్తులుగా మారిన వారి తో పోలిస్తే, పాపన్న పోరాడి రాజయ్యారని పేర్కొన్నారు. మేము రాజులమే.. మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని మహేష్ కుమార్ అన్నారు. పేద వర్గాల కోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయా లని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలి పారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటే రియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కు మార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు, మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి న అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశా రని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవరు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ గాంధీ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరా డితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నార ని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

# 73 లక్షల ఓట్లు హుష్‌కాకి!

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా, 27,89,214 ఫారాల (58.89 శాతం) డిజిటలైజేషన్ మాత్రమే పూర్తయింది. అంత కంటే కొంచెం మెరుగ్గా... మేడ్చల్ మల్కాజిగిరిలో 63.97 శాతం, రంగారెడ్డి జిల్లాలో 65.16 శాతం డిజిటలైజేషన్ చేపట్టారు. తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ..సర్ పక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగాణలో 73,95,954 మంది ఓటర్లను తొలగించినట్లు సమాచారం. ఇప్పటివరకు 2,64, 30,494 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అత్యధి కంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,6 87 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబా ద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు. కాగా, తెలంగాణలో సర్ పక్రియ పూర్త యినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయను న్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

ఈనెల 17వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటిస్తారు. ఆ తర్వాత జాబితాలో ఉన్నవారికి నోటీసులు ఇస్తారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదానిని వీరు సమర్పించాల్సి ఉంటుంది. దానిని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) పరిశీలించి ఆమోదిస్తారు. ఆ తర్వాతే తుది ఓటర్ జాబితాలో పేరుంటుంది. అయితే, ఫారాలను ఇవ్వకుంటే.. తమ ఓటు కోల్పోయినట్లేనా? అనే ఆందోళన పలు వురిలో వ్యక్తమవుతోంది. అయితే, ఎన్యూమరేషన్ ఫారం సమర్పించకుంటే.. ఓటు హక్కును శాశ్వతం గా కోల్పోయినట్లు కాదు. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా భయపడాల్సిన పనిలేదు. ఈనెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలను స్వీకరించి ఫారం-6, అవసరమైన డిక్లరేషన్ ద్వారా వారి పేరును చేర్చుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల సమాచారాన్ని ఎన్నికల అధికారులు క్రమబద్ధీకరిస్తారు. ఈ సందర్భంగా, ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలిస్తారు. ఉదాహరణకు, ప్రస్తుత ఓటరు జాబితాలో పేరు ఉంది. కానీ, సర్ ప్రక్రియలో ఎటువంటి సమాచారం అందలేదు. అప్పుడు.. ఆ ఓటరు నిజంగా అదే చిరునామాలో నివసిస్తున్నారా? ఓటరు జీవించి ఉన్నారా? మరోచో టికి శాశ్వతంగా వెళ్లిపోయారా? అనే అంశాలను పరిశీలిస్తారు. ఫారం ఇవ్వలేదనే కారణంతో అర్హుడై న ఓటరును ఎలాంటి విచారణ లేకుండా, అభ్యంత రాలను స్వీకరించకుండా తొలగించడం అనేది ఉండదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణ కోసమే బతికిన పెద్ది

(మొదటి పేజీ తరువాయి)

వస్తామన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెడతామన్నారు. భవిష్యత్ తరాలు గుర్తు చేసుకునే విధంగా ఘన నివాళులు అర్పిద్దామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అని బీఆరఎస్ కేటీఆర్ అన్నారు. ప్రజల్లో సుదర్శన్‌రెడ్డి పట్ల ఉన్న గౌరవం.. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నవారి సంఖ్యను చూస్తే తెలుస్తోందని చెప్పారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ సంస్మరణ సభలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆరఎస్ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా పెద్ది సుదర్శన్‌రెడ్డి భారీ ఎత్తున నిర్వహించేవారు. ఆయన్ను బతికించుకునేందుకు ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేశాం. ఎవరైనా ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం. ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిచి నా.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన పనిచేశారు. నర్సంపేటలో నిర్మించే మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతాం. ఆయన కుటుంబాన్ని కాపాడుకునే బాధ్యతను బీఆరఎస్ పార్టీ తీసుకుంటుందని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా సాగిన పోరాటం, తెలంగాణ అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే గా పెద్ది చేసిన శాశ్వత పనులపై చేసిన డాక్యుమెంట్ ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. డాక్యుమెంటరీ చూసి పెద్ది భార్య స్వప్న కన్నీరుమున్నీరైంది. కార్యక్రమంలో శాసన మండలి విపక్షనేత సిరికొండ, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్,



మాజీ మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, గండ్ర సహా పలువురు నేతలు హాజరయ్యారు.

## పెద్ది విగ్రహావిష్కరణను అడ్డుకున్న పోలీసులు

తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహావిష్కరణలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వరంగల్ జిల్లా నర్సంపేటలో విగ్రహాన్ని ఏర్పాటుగా చేయగా అక్కడకు చేరుకున్న పోలీసులు విగ్రహ ఏర్పాటును అడ్డుకున్నారు. ప్రైవేట్ భూమిలో విగ్రహం ఏర్పాటు చేసుకుంటే వికేంటని బీఆరఎస్ నాయకులు ప్రతిఘటించారు.

# కంపించిన కొలంబియా

బొగోటా, ఆగస్టు 10: దక్షిణ అమెరికా దేశం కొలంబియా తీవ్ర భూకంపంతో చిగురుటాకులా వణికింది. సోమవారం ఉదయం (స్థానిక కాలమానం) 7.34 గంటల సమయంలో భూమి ఒక్కసారిగా కంపించిపోయింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో సంభవించిన భూకంపం ధాటికి 111 మంది మరణించారు. వందల మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని ఆ దేశ అధికారులు తెలిపారు. అనేక భారీ భవనాలు కుప్పకూలాయి. వందల భవనాలు దెబ్బతిన్నాయి. భవనాల కింద చాలామంది చిక్కుకుపోయారు. బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్లు ఆ దేశాధ్యక్షుడు అబెలార్డో డిలా ఎస్ప్రియెల్లా తెలిపారు. భూకంప కేంద్రం దేశ రాజధాని బొగోటాకు 400కిలోమీటర్ల దూరంలో చోకో ప్రావిన్స్‌లోని సాన్‌జ్‌స డెల్‌పాల్మర్‌కు 5 కిలోమీటర్ల దూరంలో భూ ఉపరితలానికి 107 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అమెరికా జియాలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది. ప్రజలంతా అప్పుడే నిద్రలేచి తమ రోజువారీ పనులను ప్రారంభిస్తున్న సమయంలో ఇళ్లన్నీ ఒక్కసారిగా ఊగిపోవటంతో భయంతో బయటకు పరుగులు తీశారు. రోడ్లపై పరుగులు తీస్తున్న ప్రజలపై భవనాల శకలాలు ఆకాశం నుంచి వచ్చి పడటంతో చాలామంది గాయపడ్డారు. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ భూకంపానికి దేశంలో మూడో అతిపెద్ద నగరమైన కలి అధికంగా ప్రభావితమైంది.



# డబుల్ ఇంజన్ స్పీడుతో ముందుకెళ్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఆ రోజు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చడానికి ఒక సంకల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొల్లేరు విషయంలో అన్ని విషయాలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని తెలిపారు. శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం రాకముందు రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న వారికి పట్టాలు ఇచ్చారని ప్రస్తావించారు. అప్పటి సమస్యలు ఇప్పుడు పరిష్కారించామని సీఎం వెల్లడించారు. ఇంతకన్నా రాజకీయ జీవితంలో కావాల్సినదేముందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లో ఎవరి ఫొటో వేసుకోడానికి వీల్లేదని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వారు భూములు అడిగితే, ప్రజలు ఇవ్వకపోతే, ఆ భూములను 22ఏ లో పెట్టి ఇబ్బందులు పెట్టారని ధ్వజమెత్తారు. ఆయా సమస్యలు పరిష్కరిస్తే, ప్రజలు జేజేలు కొడతారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే 151 సీట్ల పార్టీ ఏమైందో ప్రజలు చూశారని సీఎం చంద్రబాబు అన్నారు. తాను కూడా బటన్ నొక్కవచ్చని, పరదాల చాటున రావచ్చని, విమానంలో తిరిగి వెళ్లిపోవచ్చని కానీ జగన్ లాగా తాను చేయనని తెలిపారు. ఇలా చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 7700 గ్రామాల్లో 32 లక్షల 32 వేల పాస్ పుస్తకాలు ఇచ్చామని ప్రస్తావించారు. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ఉపయోగించి పాస్ పుస్తకాలు చేయించామని తెలిపారు. దానిలోని వివరాలు ఎవరు మార్చలేరని అన్నారు. 9365 గ్రామాల్లో 68 లక్షల 64వేల పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలిపారు. రాబోయే ఏడు నెలల్లో వాటిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని పేర్కొన్నారు. రౌడీలను, గంజాయి బ్యాచ్‌లను అణిచివేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ గౌరవప్రదమైన కార్యక్రమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి సంబంధించిన కార్యక్రమమని చెప్పారు. కోటి మందికి పట్టాలు ఇచ్చేటప్పుడు అవి నీతి జరుగుతుందని.. అది జరగకుండా ఉండాలనే గ్రామసభల్లో ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలు కూడా కుటుంబ వివాదాలు తగ్గించుకుని, లిటిగేషన్లు లేకుండా చూడాలని సూచించారు. తాను నాలుగోసారి సీఎంగా చేస్తున్నానని.. సీఎం పదవి తనకు కొత్తమే కాదని చెప్పారు. అప్పటికన్నా స్పీడు పెంచానని తెలిపారు. టెక్నాలజీ కూడా పెంచామని వెల్లడించారు. ఈ జిల్లాలో ఎక్కడ చూసినా చేపల చెరువులు ఉంటాయని ప్రస్తావించారు.. తాగునీరు మాత్రం ఉండదని చెప్పారు. కైకలూరులో తాగునీటి ఎద్దడి నివారణకు రూ.36 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. సూపర్ సిక్స్ అమలు చేశామని స్పష్టం చేశారు. గుంతలు లేని రోడ్లపై సజావుగా ప్రయాణం చేసేలా చేస్తామని వెల్లడించారు.ఇప్పటికే గడ్డు పరిస్థితులు అధిగమిస్తూ, ముందుకు పోతున్నామని చెప్పారు. ప్రపంచం అంతా ఆహారపు అలవాట్లు మారుతున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు.. భవిష్యత్తు అంతా ఆక్వారంగానిదే అని ఆనాడే చెప్పామని ప్రస్తావించారు. ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి రూపాయిన్నరకే కరెంటు ఇచ్చామని తెలిపారు. వైసీపీ హయాంలో జోన్, నాన్ ఆక్వా జోన్ అని చెప్పి ఆక్వారంగాన్ని ఇబ్బంది పెట్టారని ధ్వజమెత్తారు. ఏపీలో ఒక దౌర్భాగ్య పార్టీ ఉందని.. అదే గొడ్డలి పార్టీ అని విమర్శించారు. తన 48 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సమస్యలు చూశామని ప్రస్తావించారు. అప్పట్లో నక్సలైట్ల సమస్య ఉండేదని చెప్పారు. తాను వేంకటేశ్వరస్వామి దర్శనానికి వెళ్తుంటే, 23 క్లామోర్‌మైన్స్ పెట్టి చంపాలని చూశారని అన్నారు. తాను భయపడలేదని.. తాను ప్రజలకు చేసిన మంచి తనను కాపాడుతుందని భావించానని అన్నారు. రాయలసీమ రాజకీయ ముఠా కక్ష్యలు .. లేకుండా చేయాలని గట్టిగా తాము నిర్ణయించుకున్నామని.. వాటిని లేకుండా చేశామని తెలిపారు. హైదరాబాద్‌లో గతంలో మత కక్ష్యలను రెచ్చగొట్టి, ఆరునెలలు కర్ఫ్యూ ఉండే పరిస్థితి ఉండేదని సీఎం చంద్రబాబు చెప్పారు. 2019 నుంచి 2024 వరకు గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్‌లు ఉండేవని, రౌడీయిజం చెలాయించేవారని అన్నారు. రౌడీయిజాన్ని పూర్తిగా అరికట్టామని స్పష్టం చేశారు. కొంతమంది పొగాకు రైతులు మంచి రేటు వస్తుందని ఎక్కువగా పంట వేశారని తెలిపారు. దానివల్ల రేటు తగ్గిందని.. తాము కేంద్రప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. దేవరపల్లిలో రైతులను పరామర్శించడానికి జగన్ వచ్చారని.. రైతుల పంటను తొక్కేశారని ఆగ్రహించారు. చొక్కాలు విప్పి విన్యాసాలు చేశారని.. బైకులతో జనాలను ఢీకొట్టారని మండిపడ్డారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇవ్వకుండా 356 పిటిషన్లు వేశారని దుయ్యబట్టారు. కష్టపడి చదివిన వారికి ఉద్యోగాలు ఇస్తే.. సంవత్సరం తర్వాత వైసీపీ వారు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారని ఆగ్రహించారు. వైసీపీకి వ్యతిరేకంగా కర్నూలులో ఆందోళన చేశారని.. అయినా వారికి సిగ్గుండాలని విమర్శించారు. ఈ రోజు మళ్లీ ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తే.. తామే చేశామని వైసీపీ నేతలు ఇప్పుడు చెప్పడం విడ్డూరంగా ఉందని సీఎం ఎద్దేవా చేశారు. పోలవరం, అమరావతి పూర్తి అయితే అది తామే చేశామంటారని విమర్శించారు.



# సాగర్ తీరంలో మహా వరుణయాగం

(మొదటి పేజీ తరువాయి)

శాస్త్రోక్తంగా పూజలు జరిపి పూర్తి చేశారు. ఈ వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని హోమగుండంలో పూర్ణాహుతి సామాగ్రిని సమర్పించారు. కృష్ణా, గోదావరి నదులు జలకళను సంతరించుకోవాలని, రాష్ట్రంలోని చెరువులు, రిజర్వాయర్లు నిండి పంటలు సమృద్ధిగా పండాలని సీఎం దంపతులు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ క్రతువులో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనగా, శాస్త్రోక్తంగా నిర్వహించిన మహాపూర్ణాహుతితో ఈ వరుణ యాగం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం పాడిపంటలతో విలసిల్లాలని కాంక్షిస్తూ.. ప్రభుత్వం వరుణయాగం నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామున ఆదిపూజ నిర్వహించి యాగ క్రతువును ప్రారంభించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దంపతులు ఈ యాగంలో పాల్గొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీమంత్రి జానా రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు యాగ క్రతువులో పాల్గొన్నారు.

# గ్లోబల్ హబ్‌గా తెలంగాణను ఇంధన రంగం అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఆధునిక బ్యాటరీ ఇంధన నిల్వ వ్యవస్థల సమన్వయం , సమాన అవకాశాలతో కూడిన శక్తి పరివర్తన మార్గాలపై పరిశోధకులు, అధికారులతో డిప్యూటీ సీఎం విస్తృతంగా ఆలోచనలు పంచుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన వినూత్న పునరుత్పాదక ఇంధన మోడల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పారదర్శకమైన హరిత విధానం ద్వారా గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో సౌరశక్తి సహా ఇతర పునరుత్పాదక సామర్థ్యాన్ని వేగవంతంగా విస్తరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సోలార్ ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టడం, పీఎం'కుసుమ్ పథకం ద్వారా అన్నదాతలకు స్వచ్ఛ ఇంధనాన్ని అందించడం వంటి ప్రజాకేంద్రిత నమూనాలు అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నాయి. 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు క్లీన్'టెక్ పరికరాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్న తీరును ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు.సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా రాష్ట్ర ఇంధన రంగానుభవాలను ఉపయోగించుకుని తెలంగాణలో సరికొత్త ఇంధన విప్లవానికి శ్రీకారం చుట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. విద్యుత్, రవాణా, పారిశ్రామిక , వాతావరణ స్థిరత్వ రంగాలలో సంయుక్త అధ్యయనాలు చేపట్టడం, విధాన నిర్ణేతలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో ఇంధన భద్రతను, ఆర్థిక పోటీతత్వాన్ని మరింత బలోపేతం చేసేందుకు యసీ బర్క్లీ ప్రతినిధులతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# కర్రెగుట్టల్లో ఎగిరిన జాతీయ జెండా

(మొదటి పేజీ తరువాయి)

డీజీపీ మాట్లాడుతూ తెలంగాణ పోలీసులు, గ్రేహౌండ్స్, ప్రత్యేక పోలీసు బలగాలు, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు, ఛత్తీస్‌గఢ్ పోలీసుల సమన్వయ సమన్వయం వల్ల ఆపరేషన్ కగార్ చర్యల ఫలితంగానే మావోయిజమంతమైందన్నారు. ఆపరేషన్ కాగార్‌లో సుమారు 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని, పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్లలో మృతిచెందగా మరికొందరు సాధారణ జీవితంలోకి వచ్చారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి ప్రభుత్వం ఆర్థిక సాయం, భూముల కేటాయింపు, ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని, వారు సమాజంలో కలిసిపోయేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని వెల్లడించారు.

కర్రెగుట్టకు పర్యాటకంగా అపార అవకాశాలున్నాయని, పర్యావరణ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డీజీపీ తెలిపారు. పామూరు నుంచి చలమడ వరకు తారు రోడ్డు పనులు పూర్తయ్యాయని, త్వరలోనే బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తామని చెప్పారు. విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్‌తో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించి ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. పామూరు శిబిరం సమీపంలోని గుత్తికోయ కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన డీజీపీ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మావోయిస్టు వ్యతిరేక పోరాటంలో సీఆర్పీఎఫ్ పాత్రను డీజీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. కుటుంబాలకు నెలల తరబడి దూరంగా ఉండి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వర్తిస్తున్న సీఆర్పీఎఫ్ 196 బెటాలియన్ సిబ్బంది సేవలు శాంతి పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. ఈ పర్యటనలో అదనపు డీజీపీ సంజయ్ జైన్, ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ కార్తికేయ, ఎస్ఐబీ ఎస్పీ సింధు శర్మ, ములుగు కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ములుగు ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, సీఆర్పీఎఫ్ అధికారులు, రెవెన్యూ, పర్యాటక శాఖల అధికారులు పాల్గొన్నారు.



www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# రంగారెడ్డి



## వైభవంగా మన్నె సంఘం బోనాల ఉత్సవాలు

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 10 :**

ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం సంగారెడ్డి జిల్లా మన్నె సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని స్థానిక ఐబీ అతిథి గృహం నుంచి ఎస్పీ కార్యాలయం సమీపంలోని నల్లపోచమ్మ దేవస్థానం వరకు భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు నిర్వహించారు. మన్నె సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నె నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. డప్పుల మోతలు, పోతురాజుల విన్యాసాలు, యువత నృత్యాలతో ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె సంఘం అధ్యక్షుడు మన్నె నారాయణ, ప్రధాన కార్యదర్శి మన్నె వెంకట్ మాట్లాడుతూ నల్లపోచమ్మ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్, కౌన్సిలర్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, మహిళలు, యువత, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ల

## దేశ ఐక్యతను చాటేలా హర్ ఘర్ తిరంగా అభియాన్ మాజీ కార్పొరేట్ - కొంతం దీపిక

**సికింద్రాబాద్, ఆగస్టు 10(వార్త వేదిక సూర్య)**



బీజేపీ కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా అభియాన్' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక క్యాంప్ కార్యాలయంలో మండల స్థాయిలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ, బూత్ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణతో పాటు సర్వజనిక్ తెలంగాణ ర్యాలీకి సంబంధించిన మండల, అసెంబ్లీ, రాష్ట్ర స్థాయి ర్యాలీల సన్నాహకాలపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ..దేశభక్తి భావాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేసి 'హర్ ఘర్ తిరంగా' అభియాన్‌ను విజయవంతం చేయాలని నిర్ణయించారు. అనంతరం ఘాస్మండి ప్రాంతంలో బూత్ స్థాయిలో ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్త, ప్రశాంత్ జైన్, బూత్ ప్రెసిడెంట్ గణేష్, మహిళా మోర్చా ప్రెసిడెంట్ సంగీత, రాహుల్, నర్సింగ్ తదితరులు పాల్గొని ప్రజలకు జాతీయ జెండాలను అందజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్, నాయకులు, కార్యకర్తలు**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (వార్త వేదిక సూర్య) :**



కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ హాజరై సాధు ప్రతాప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డి, అధ్యక్షులు నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, విఠల్ రెడ్డి, మైకేల్, సంజీవరావు, జి.వి.ఆర్., రంగమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి తన జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ మహిళలకు, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, అరవింద్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాధు ప్రతాప్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

# ఆషాఢమాసం వేళ కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి బోనాల మహోత్సవాల్లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య ) :**

కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్లలో ఆషాఢ మాస బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన సుడిగాలి పర్యటన చేపట్టారు. పలు ప్రముఖ దేవాలయాలను సందర్శించి అమ్మవార్లకు దర్శించు కున్నారు. ?పలు ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఫలహారం బండి కార్యక్రమాలు, ఆధ్యాత్మికంగా సాగిన తొట్టెల ఊరేగింపులో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్వయంగా హాజరైయ్యారు . ఈ సందర్భంగా బోనాలు, తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు, యువత, భక్తులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ మట్టి వాసన, భక్తి శ్రద్ధలు ప్రతిబింబించే పండుగ బోనాలు అని పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మహంకాళి అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. సంప్రదాయా లను, ఐక్యతను కాపాడుకుంటూ వేడుకలను వైభవంగా నిర్వహించిన నిర్వాహకులకు, పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.?ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్లు రాము యాదవ్, సరిత, సుగుణమ్మ, ధర్మారెడ్డి, రాఘవేంద్ర యాదవ్, రాజేష్ యాదవ్, తిరుపతి రెడ్డి, మైసిరెడ్డి, ఈర్లపల్లి ప్రవీణ్, జగదీష్, వెంకటరమణ, మధగౌడ్, శశి, అనిల్, రాజు, ఈశ్వర్, రాజేష్, క్రాంతి యాదవ్, సరికొండ దుర్గేష్, రవీందర్ యాదవ్, మధు గౌడ్, సంతోష్ గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ఇంచు భూమి కూడా పోనివ్వం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**-రాజేంద్రనగర్ భూబాధితులకు టీఆర్పీ చీఫ్ భరోసా**

**-రియల్ మాఫియాకు వత్తాసు పలికితే పోలీసులనూ బోనులో నిలబెడతామని హెచ్చరిక**



**రాజేంద్రనగర్, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేద కుటుంబాలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొండంత అండగా నిలిచారు. పేదల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై, వారికి వత్తాసు పలుకుతున్న స్థానిక పోలీసులపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. బాధితులకు ధైర్యాన్ని ఇస్తూ, వారి హక్కుల పోరాటంలో తాను ఎందాకైనా వెళ్తానని స్పష్టం చేశారు. ?పోలీసులకు హెచ్చరిక -- కోర్టు ఆర్డర్ గౌరవించాల్సిందే సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, రాజేంద్రనగర్ పోలీసులు రియల్ మాఫియా మరియు విల్లా యజమానుల దగ్గర లంచాలు తీసుకుని పేదలను వేధిస్తున్నారని మల్లన్న ఆరోపించారు. గుండాలతో కలిసి ఇళ్లపై దాడి చేయించడం, ప్రజలను తరిమేయడం అత్యంత దారుణమన్నారు. పోలీసులు కోర్టు తీర్పును ధిక్కరించి భూముల్లోకి వస్తే వారి పేర్లను వీడియో తీసి ఉంచండి. నేరుగా నేనే హైకోర్టులో కేసులు వేసి వారిని బోనులో నిలబెడతా. స్టేషన్లకు పిలిచి రాజీ పడాలని ఒత్తిడి చేస్తే అధికారులను వదిలిపెట్టేది లేదు అని హెచ్చరించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడిన మల్లన్న, ఇప్పటి వరకు ఒకలెక్క... నేనొచ్చాక ఒకలెక్క అని భరోసానిచ్చారు. మీ భూమిలో నుంచి ఇంచు భూమి కూడా పోనివ్వను. పోలీసులు కానీ, గుండాలు కానీ అర్ధరాత్రి వేళ దాడికి వచ్చినా సరే, ఒక్క ఫోన్ కాల్ చేస్తే రాత్రి 2 గంటలకైనా నేరుగా వచ్చి అడ్డుకుంటా అని హామీ ఇచ్చారు. గతంలో గౌలిదొడ్డి వద్ద కబ్జాదారుల షీట్లను తన్ని పడేసి పేదలకు న్యాయం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ భూకబ్జా వ్యవహారంపై సైబరాబాద్ సీపీ, హోమ్ సెక్రటరీ మరియు ముఖ్యమంత్రి కార్యాలయానికి (సీఎంఓ ) ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. బాధ్యులైన అధికారులపై, కబ్జాదారులపై చట్టపరమైన పోరాటం చేసి పేదలకు న్యాయం జరిగే వరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు.

# కేపీహెచ్‌బీ పరిధిలో 60 ఏళ్ల వ్యక్తి అదృశ్యం

**ఇంటి నుంచి వెళ్లిన రాములు..**

**ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**



**కూకట్ పల్లి, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య) :**కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఏళ్ల వ్యక్తి అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాయి ప్రశాంత్ కాలనీ, తులసి నగర్ కమిటీ హాల్ సమీపంలో నివాసం ఉంటున్న కత్రావత్ రాములు (60) అనే వ్యక్తి ఈ నెల 5వ తేదీ రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఆగస్టు 5న రాత్రి సుమారు 8 గంటల సమయంలో రాములు, కుటుంబ సభ్యుల మధ్య వివాదం జరిగింది. ఈ క్రమంలో బుజ్జితో మాటామాటా తీవ్రరూపం దాల్చడంతో ఆయనను ఇంటి నుంచి వెళ్లిపోవాలని చెప్పినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన రాములు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారు. ఆ రాత్రి ఆయన ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్డ్ ఆఫ్ వస్తుండటంతో ఆందోళనకు గురయ్యారు. బంధువులను సంప్రదించినా సమాచారం లభించలేదు. అయితే ఆగస్టు 7న ఉదయం సుమారు 10 గంటల సమయంలో బంధువు వినోద్ రాములను చూసినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఆ తర్వాత నుంచి ఆయన ఫోన్ స్విచ్డ్ ఆఫ్‌లో ఉండటంతో ప్రస్తుతం ఆచూకీ తెలియరాలేదు. రాములు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఎత్తు సుమారు 5 అడుగులు. ఈ ఘటనపై ఆయన భార్య కత్రావత్ జెమిని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేపీహెచ్‌బీ పోలీసులు అదృశ్యం కేసుగా నమోదు చేసి రాములు ఆచూకీ కోసం గాలిస్తున్నారు. రాములు గురించి సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

## మూసాపేట్‌లో ఘనంగా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు

**కూకట్ పల్లి, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య) :**



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ ఊరేగింపులో మున్నూరు కాపు సంఘం సభ్యులు, యువకులు, సంఘ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి జిల్లా జీత్ రావు, తూము నర్సింగ్ రావు, జగదీష్, వేణు, బాబు రావు, యువక మండలి అధ్యక్షుడు తూము మనోజ్ కుమార్, సప్పిడి వెంకటేష్, యువక మండలి ప్రధాన కార్యదర్శి సప్పిడి శశాంక్ తో పాటు మున్నూరు కాపు సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

**సికింద్రాబాద్ ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య )**



బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ ఎఆర్కె నగర్ పలు ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు జల సాయి యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఫలహారం బండి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జల ఆశూ యాదవ్, బి.మహేష్, కె.సూరి, కె.ఆనంద్, కె.చందు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**- సంగారెడ్డిలో ఈ నెల 15న సీఎం పర్యటన**

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 10:**

సంగారెడ్డి పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ, జగ్గారెడ్డి కలిసి పరిశీలించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సభలు, కార్యక్రమాలు నిర్వహించనున్న అంబేద్కర్ స్టేడియం, తారా డిగ్రీ కళాశాల ప్రాంగణాలను వారు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశించారు.ఈ సందర్భంగా సంబంధిత ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులు , ఆర్డిఓ మున్సిపల్ కమిషనర్ తాసిల్దారు పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫలహారం బండ్లను సందర్శించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, ఆగస్టు 10(వార్త వేదిక సూర్య)**



బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా సీతాఫలమండి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫలహారం బండ్లను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల నిర్వాహకుల ఆహ్వానం మేరకు సందర్శించారు.ఈ సందర్భంగా ఫలహారం బండ్ల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం నిర్వాహకులు, స్థానిక ప్రజలతో కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## సంగారెడ్డిలో ఘనంగా మన్నె సంఘం బోనాల ఉత్సవాలు

**సంగారెడ్డి వార్త వేదిక సూర్య ఆగస్టు 10 :**



సంగారెడ్డి పట్టణంలో మన్నె సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐబీ నుంచి అస్తబల్ వరకు బోనాల ఊరేగింపు వైభవంగా కొనసాగింది. ఊరేగింపులో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. చింత సాయినాథ్ చిందులు వేస్తూ సందడి చేశారు.ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ, బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ నాని, నారాయణ, వెంకటేశం, మన్నె సంఘం నాయకులు, మహిళలు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ బంగారు మైసమ్మ ఆలయంలో తొట్టెల ఊరేగింపు --- పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య ) :**



ఆషాఢ బోనాల పండగను పురస్కరించుకుని కాటేదాన్, గణేష్‌నగర్‌లోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన ఘనమైన తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆయన ఆలయంలో మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శనం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అమ్మవారి కృపాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## నాగర్‌కర్నూల్



## బికళ్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి జూపల్లి

**ఆగస్టు10 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :**

చిన్నంబావి మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నేడు పెంట్ల వెల్లి మండలం గోపాలాపూర్ గ్రామంలో లబ్ధిదారులకు 3303828/- రూపాయల చెక్కులను అందజేయడం జరిగినది

పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం కాకుండా ప్రభుత్వం అందజేస్తున్న రూ. 1,00,116 ఆర్థిక సహాయాన్ని పొందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి గ్రామ సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తహశీల్దార్ గారు తదితరులు ఉన్నారు

## జటప్రోలులో యంగ్ ఇండియా స్కూల్ పనులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య ) :**



కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం జటప్రోలులో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీపడకుండా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం

రాష్ట్రంలోని అన్ని వర్గాల పిల్లలకు సమానంగా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోందని మంత్రి తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

విద్యతోపాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆధునిక వసతులు, ప్రయోగశాలలు, క్రీడా సదుపాయాలతో ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో బాలురు, బాలికలకు ప్రత్యేకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ విజన్ అని తెలిపారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయడం ద్వారా తెలంగాణ విద్యార్థులను భవిష్యత్ పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జటప్రోలు పాఠశాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



### స్వేచ్ఛ వాణిజ్య వ్యాపార ఒప్పందాన్ని రద్దు చేయాలి

### విబిగ్రాంజి పథకాన్ని రద్దు చేయాలి

### జైల్ బరో సందర్భంగా పట్టణంలో ర్యాలీ అరెస్ట్



**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 10 (వార్తా వేదిక సూర్య )**

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి రావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం



డి సలీం వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ లు పిలుపునిచ్చారు

సోమవారం సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జైల్ భరో సందర్భంగా సుభాష్ విగ్రహం నుండి పెద్ద గడియారం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తుండగా కలెక్టర్ బంగ్లా దగ్గరకు రాగానే పోలీసులు అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను ముందుకు తీసుకెళ్తూ కార్మికుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్నదన్నారు. లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సరవణ బిల్లు-2025ను ప్రవేశపెట్టడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. సులభతర వ్యాపారం పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 300 మందికి పైగా పనిచేసే కంపెనీల్లో కార్మికులను ఎలాంటి నోటీసు లేకుండా తొలగించే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. "హైర్ అండ్ ఫైర్" విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల రక్షణకు, వారి హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకునేంత వరకు ప్రజా ఉద్యమాలు, జైల్ భరో వంటి కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటలకు సమగ్ర మద్దతు, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి హామీ పనులను విస్తరించి, పనిదినాలు పెంచడంతో పాటు కూలీలకు గిట్టుబాటు కూలి అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనం, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో అవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, రైతు సంఘం జిల్లా నాయకులు నలపరాజు సైదులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కొండా అనురాధ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, గంజి రాజేష్, కత్తుల యాదయ్య, సుంకర బోయిన వెంకన్న, సాగర్ల మల్లయ్య, పేర్ల సంజీవ, గౌరీదేవి మధుసూదన్, కట్ట అంజయ్య, కందే యాదగిరి, బొల్లు రవీందర్, ఉప్పల గోపాల్, ఔరేసు మారయ్య, చల్ల యాదయ్య, పజ్జూరు యాదగిరి, సరిత తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత బ్యూటీషియన్ శిక్షణ ప్రారంభం

**ఆగస్టు10 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :**

వనపర్తి జిల్లాలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఉచిత బ్యూటీషియన్ శిక్షణ ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ అనిల్కుమార్ తెలిపారు. కార్యక్రమానికి వనపర్తి లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ లోకేశ్, ఐడీబీఐ యూనియన్ బ్యాంక్ మేనేజర్ వినయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. శ్రీధర్, తిలక్ పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం కట్టిన మహాత్మ జ్యోతిబాపూలే చారిటబుల్ ట్రస్ట్

### 990కి పైగా ఇంటర్,585కి పైగా ఎస్ఎస్సి మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు ఘన సన్మానం

**నాగర్ కర్నూల్ ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య )**



మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల్లో 2025--26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆదివారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ భవనం--327లో మహాత్మ జ్యోతిబాపూలే చారిటబుల్ ట్రస్ట్,బీసీ టీచర్స్ అసోసియేషన్ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ క్లాస్మేట్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు

ఇంటర్మీడియట్‌లో 990కి పైగా మార్కులు సాధించిన ఎస్. సాయి లహరి-కల్వకుర్తి,పి. ఐశ్వర్య పెద్దకొత్తపల్లి,ఎల్. మోక్ష,జంగారెడ్డిపల్లి,పి.జోష్నా ,యంగంపల్లి,డి.పల్లవి - వెంకటాపూర్,ఎస్.శ్రీనిధి - జంగారెడ్డిపల్లిలను సన్మానించారు.

ఎస్ఎస్సి లోనూ సత్తా

ఎస్సెస్సీలో 585కి పైగా మార్కులు సాధించిన జె.హారిక - పెద్దగూడెం,ఎస్.సాయికి రెడ్డి,మాచినేనిపల్లి,ఎం.ప్రణతి, మాదారం,ఎం.రిషిక, పెద్దాపూర్,టీ.ఉమేష్ చంద్ర కొల్లాపూర్,కే.ఆనంద్, నీలాహాలి,ఏ.మానస- మేడపల్లి, వనపర్తిలను ఘనంగా అభినందించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదో తరగతి,ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి పనిచేయాలని సూచించారు. చెడు మార్గాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హితవు పలికారు. భవిష్యత్తు లో విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థుల సమక్షంలో నిర్వహిస్తే మరింత స్ఫూర్తిదాయకంగా ఉంటుందని,ఇకపై అలాగే నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

వైస్ చైర్మన్ బాదం రమేష్ మాట్లాడుతూ కార్యక్రమంలో బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు.

సీనియర్ లెక్చరర్ మాసయ్య మాట్లాడుతూ పేదరికం విజయానికి అడ్డంకి కాదని,పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉదాహరణలతో వివరించారు.

ట్రస్ట్ ఫౌండర్ పచ్చిపాల సుబ్బయ్య మాట్లాడుతూ"విద్యార్థులకు మేమున్నాం. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తాం అని భరోసా ఇచ్చారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నామని,దేవికానీ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో ఎంతోమంది స్థిరపడుతున్నారని తెలిపారు.

బీసీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.వెంకటయ్య మాట్లాడుతూ యువత చెడు ఆకర్షణలకు దూరంగా ఉండి మంచి లక్ష్యాలను ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఈవో విజయ్ కుమార్ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నారాయణ గౌడ్,క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ వాస రాఘవేందర్,బీసీటీఏ జిల్లా అధ్యక్షుడు సి.భాస్కర్,డీటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కూరాకుల ఆంజనేయులు సోమశిల,6వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు,సురేష్,గువ్వల రాములు,పచ్చిపాల సుదర్శన్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా, కుల సంఘాల నాయకులపై పోలీసుల చర్యలు ఆపాలి

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరు

### ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలి

### గోలి సైదులు

**నల్లగొండ బ్యూరో, ఆగస్టు 10 (వార్తా వేదిక సూర్య )**



ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమిస్తున్న ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులపై పోలీసు చర్యలు, అరెస్టులు, నిర్బంధాల ద్వారా ఉద్యమాలను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు ఆరోపించారు. ఇటీవల నల్లగొండ పరిధిలోని పోలీస్ స్టేషన్ల వద్ద ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పోలీసు అధికారులను కలిసి తమ సమస్యలు, ఉద్యమ కార్యక్రమాలు మరియు నాయకులపై తీసుకుంటున్న చర్యలపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల వద్ద నాయకులు జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, త్రిపురారం మండల పోలీస్ స్టేషన్లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కామర్ల జానయ్య, మాల మహానాడు రాష్ట్ర నాయకులు చింతపల్లి లింగమయ్య, బి సి విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్, జాతీయ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూన యాదయ్య మరియు ఇతర కార్యకర్తలు పోలీసు అధికారులతో కలిసి ఉన్న దృశ్యాలు నమోదయ్యాయి. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలపై ప్రజా సంఘాలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని, వాటికి సమాధానాలు ఇవ్వాల్సింది పోయి పోలీసు కేసులు, అరెస్టులు, నిర్బంధాల ద్వారా గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని గోలి సైదులు పేర్కొన్నారు. "ప్రజల సమస్యలను ప్రశ్నించడం నేరం కాదు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేసి ఉద్యమాలను ఆపలేరు. ఒకరిని అరెస్టు చేస్తే ప్రశ్నించే గొంతులు మరింత పెరుగుతాయి" అని ఆయన అన్నారు.



ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులపై ఏవైనా కేసులు నమోదు చేసినా అవి చట్టబద్ధమైన ప్రక్రియలో, పారదర్శకంగా ఉండాలని, అనవసరమైన నిర్బంధాలు లేదా వేధింపులకు పాల్పడవద్దని ఆయన పోలీసు అధికారులను కోరారు. సామాజిక న్యాయం, ఎస్సీ హక్కులు, రిజర్వేషన్లు మరియు ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై చర్చించి పరిష్కారం చూపే వరకు ప్రజాస్వామ్య, శాంతియుత మార్గాల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని గోలి సైదులు స్పష్టం చేశారు. "అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు... ప్రజల గొంతును అణచలేరు."అన్నారు.

## అమెరికా పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య ):**



అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డికి ఆత్మీయ స్వాగతం లభించింది. సోమవారం క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అమెరికా పర్యటన విశేషాలను ఆమెతో పంచుకున్నారు. నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సంబంధించి మరింత సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 83
మంగళవారం
11 ఆగష్టు 2026



## తెలంగాణవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 10 ( వార్తా వేదిక సూర్య )**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. దేశభక్తి స్ఫూర్తితో బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ ఇళ్లపై జాతీయ పతాకాలను ఎగురవేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

'హర్ ఘర్ తిరంగా--తిరంగా యాత్ర' రాష్ట్ర కార్యనిర్వాహక కన్వీనర్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో రాష్ట్రంలో కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తార్నాకలోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. త్రివర్ణ పతాకం దేశ ప్రగతి, వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఏడాది 'వందేమాతరం' 150 ఏళ్ల వేడుకలకు ఈ కార్యక్రమాన్ని అంకితం చేయడం ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు.

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా'ను దేశభక్తి వేడుకగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కూడా తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రతి భారతీయుడు, విద్యార్థులు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

ఆగస్టు 12 నుంచి 14 వరకు స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల శుద్ధి, స్మారక చిహ్నాల వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామాలు, ప్రధాన కూడళ్లలో త్రివర్ణ ర్యాలీలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బండి సంజయ్ సూచించారు.

బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి న్యూఢిల్లీలోని తమ నివాసాల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జెండాతో తీసుకున్న చిత్రాన్ని 'వందేమాతరం' గీతంతో పాటు హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి సంబంధించిన అధికారిక వేదికలో పంచుకోవాలని కోరారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్‌రావు, తూళ్ల వీరేందర్‌గౌడ్ కూడా తమ నివాసాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యేల భాగస్వామ్యంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తమ నివాసాల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమురయ్య కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం, జిల్లాల్లో బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల బాధ్యులు తమ ఇళ్లపై జాతీయ పతాకాలను ఎగురవేస్తున్నారని డా. మేకల శిల్పారెడ్డి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో హర్ గర్ తిరంగా అనే గుర్తుతో పంచుకుంటూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని వెల్లడించారు.

# మానవ సేవే మాధవ సేవ




**జన్మదిన వేడుకల్లో మానవత్వం చాటిన అజార్ అలీ...**
**మతిస్థిమితం కోల్పోయిన నిరాశ్రయులకు అన్నదానం..**
**సేవా కార్యక్రమంతో ఆదర్శంగా నిలిచిన నవాబుపేట మండల ఉపసర్పంచ్..**

**మహబూబ్ నగర్, బ్యూరో, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య ):**

జన్మదిన వేడుకలు అంటే కేక్ కట్ చేయడం, స్నేహితులతో సరదాగా గడపడం మాత్రమే కాకుండా.. ఆ రోజును సమాజానికి ఉపయోగపడేలా చేసుకుంటే ఆ ఆనందం మరింత గొప్పగా ఉంటుందని నిరూపించారు నవాబుపేట మండల ఉపసర్పంచ్ అజార్ అలీ. తన జన్మదినాన్ని పురస్కరించుకుని మతిస్థిమితం కోల్పోయిన నిరాశ్రయులు, అనాథల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.

జడ్చర్లలోని శ్రీ సత్యేశ్వర సేవా ఆశ్రమంలో ఈశ్వర్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో అందరి ఆదరణకు దూరంగా, కనీస అవసరాల కోసం కూడా ఇతరులపై ఆధారపడే నిరాశ్రయులకు ఆప్యాయతతో భోజనం అందించడం ద్వారా వారి పట్ల మానవీయతను చాటుకున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదనే భావనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

**ఆడంబరాలకు దూరంగా.. సేవా మార్గంలో జన్మదినం..**

ప్రస్తుత కాలంలో జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం సాధారణంగా మారింది. అయితే అజార్ అలీ మాత్రం తన జన్మదినాన్ని వినూత్నంగా జరుపుకోవాలని నిర్ణయించుకుని, నిరాశ్రయుల ఆకలి తీర్చడాన్ని ఎంచుకున్నారు. తన సంతోషాన్ని సమాజంలోని ఆపన్నులతో పంచుకోవాలనే ఆలోచనతో నిర్వహించిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.



ఒక పూట కడుపునిండా భోజనం అందించడం చిన్న విషయంగా కనిపించినప్పటికీ.. ఆప్యాయతకు దూరమైన వారికి అది ఎంతో విలువైన అనుభూతి. అన్నదానంతో పాటు వారితో ఆత్మీయంగా మెలగడం ద్వారా మానవత్వానికి నిజమైన అర్థాన్ని చూపించారు.

**సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు..**

ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులందరికీ అజార్ అలీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై చూపుతున్న ప్రేమ, ఆదరణ, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

జన్మదినం సందర్భంగా తనకు లభించే ఆనందాన్ని ఇతరుల ముఖాల్లో చిరునవ్వుగా చూడాలనే ఆలోచనతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం.."మానవ సేవే మాధవ సేవ" అనే మాటకు సార్థకత చేకూర్చింది. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలిచి, సమాజంలో మానవతా విలువలను పెంపొందించాలని పలువురు ఆకాంక్షించారు..

# పాలమూరు-రంగారెడ్డి డీపీఆర్ వెనక్కి పంపడం దుర్మార్గం



మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య ):**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పి ఆర్ ఎల్ ఐ ) డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపడం దుర్మార్గమని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు. ఈ వ్యవహారంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న విషయం మరోసారి బట్టబయలైందని విమర్శించారు.

కాంగ్రెస్, బీజేపీకి చెందిన 16 మంది ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ఒక్క ఎంపీ కూడా గళమెత్తడం లేదని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను రెండు పార్టీలు కలిసి ఆంధ్రప్రదేశ్‌కు దోచిపెడుతున్నాయని విమర్శించారు.

సీఎం రేవంత్‌రెడ్డి తన గురువు చంద్రబాబు ఎజెండాను అమలు చేస్తూ, సొంత జిల్లా ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లాను వలసల జిల్లాగా మార్చిన కాంగ్రెస్.. ఇప్పుడు మరోసారి అన్యాయం చేస్తోందన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. ఇతర రాష్ట్రాల ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇస్తున్న కేంద్రం తెలంగాణ ప్రాజెక్టుల విషయంలోనే అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఎందుకని ప్రశ్నించారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు సుమారు 90 శాతం పూర్తయ్యాయని, ఒకటి రెండు మినహా దాదాపు అన్ని అనుమతులు సాధించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే డీపీఆర్‌ను ఆమోదించి ప్రాజెక్టుకు సహకరించాలని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.

# భూత్పూర్‌లో బీజేపీ, బీఆర్ఎస్‌కు షాక్



## కాంగ్రెస్‌లో చేరిన కీలక నాయకులు

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య ):**

దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై భూత్పూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డుకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ మహబూబ్‌నగర్ జిల్లా ఎస్టీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ ఆంగోత్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ యువనాయకుడు కాట్రవత్ ఆనంద్ నాయక్ ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ మూడవత్ బాలకోటి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో భూత్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూత్పూర్ మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నాగిరెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## నవాబుపేటలో పారిశుద్ధ్య చర్యలు

### పిచ్చి మొక్కలు, గడ్డి తొలగింపు..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య ):**

గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలతో విపరీతంగా పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నవాబుపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

గ్రామపంచాయతీ సర్పంచ్ గీతారాణి సుధాకరాచారి ఆధ్వర్యంలో వార్డుల వారీగా ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. వర్షాకాలంలో పిచ్చి మొక్కలు, గడ్డి పెరగడం వల్ల దోమలు, విషపురుగులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా వాటిని తొలగించారు.

గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా వి. నరసింహచారి, జేకే ట్రస్ట్ చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామ పరిశుభ్రత కోసం చేపడుతున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి అభిమన్యురెడ్డి ఆర్థిక భరోసా

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య ):**



మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గుడ్ల శంకరయ్య (54) ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి శంకరయ్య మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అనంతరం శంకరయ్య కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 5 వేల ఆర్థిక సాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన అభిమన్యు రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్, బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు బంగారి సంతోష వెంకటేష్, వార్డు సభ్యుడు గుడ్ల శ్రీశైలం, నాయకులు కాకర్లల యాదగిరి, బుర్ర అనిల్, గుడ్ల గోపాల్, నర్సింగ్ రావు, మలగల నరసింహ, గుడ్ల యాదయ్య, గుడ్ల లక్ష్మయ్య, గుడ్ల గోపీతో పాటు గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మేడారం వనదేవతలకు మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ ఆగస్టు 10 ( వార్తా వేదిక సూర్య )**



తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వనదేవతలకు మొక్కులు చెల్లించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. ఆలయ పీఠభూమి పనులు, క్యూలైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న నూతన క్యూలైన్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈవో కార్యాలయ పరిసరాలను కూడా సందర్శించిన మంత్రి, ముఖ్యమంత్రి పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, క్యూలైన్లు, ఇతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్. మహేందర్‌జీ, సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ ఈవో, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఉచిత దంత వైద్య శిబిరం - అన్నదాన కార్యక్రమం**

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 10 వార్త వేదిక సూర్య :** భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, సుజలదాత, తెలంగాణ రాష్ట్రంలో భువనగిరి నియోజకవర్గ తొలి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా సోమవారం పట్టణంలో కుమ్మరివాడలో ఉన్న గణపతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం 33వ వార్డు విద్యానగర్‌లోని శ్రీవాణి విద్యాలయంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రిన్స్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి





పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రానున్న రోజుల్లో కూడా మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం మరోసారి కలగాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, వారి కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్. పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి. మండల అధ్యక్షులు జనగాం పాండు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, చీమల రాజు, ఏలే శివకుమార్ తదితరులతో పాటు నాయకులు సురపల్లి రమేష్, మధుసూదన్ రెడ్డి, జెక్క రాఘవేందర్ రెడ్డి, రాకల శ్రీనివాస్, మిరియాల శ్రీనివాస్, తాడూరు బిక్షపతి, తాడం రాజశేఖర్, శివకుమార్, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీనివాస్, రొయ్యల పవన్, సైదులు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టే జానయ్య యాదవ్ కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**- జక్కుల రామ్ యాదవ్ డిమాండ్**

**మోత్కూరు, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి.ఆర్..పి.) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పై నమోదు చేసిన కేసులన్నింటినీ ఎత్తివేయాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాదవ సామాజిక వర్గం నుంచి రాజకీయంగా ఎదుగుతున్న జానయ్య యాదవ్ ను అడ్డుకునేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కొంతమంది అగ్రకులాలు నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

సూర్యాపేట కేంద్రంగా ఎదుగుతున్న ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని పోలీసులు వం-ుసగా కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. జానయ్య భార్యకు బెయిల్ మంజూరై బంధువుల ఇంటికి వెళ్లిన తర్వాత కూడా అక్కడికి వెళ్లి మరోసారి అరెస్టు చేయడం ఏమిటని రాము యాదవ్ ప్రశ్నించారు. ఈ అరెస్ట్ విషయంలో నిజంగా పోలీసులకు చట్టంపై గౌరవం ఉందా అని నిలదీశారు. జానయ్య చిన్న కుమారుడు బెంగళూరులో వైద్య విద్య అభ్యసిస్తున్నారని, అక్కడికి వెళ్లి అతన్ని కూడా అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన వారిని స్థానిక న్యాయస్థానంలో హాజరుపరచకుండా వారిని ఎక్కడికి తీసుకెళ్లారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అరెస్ట్ చేసిన జానయ్య కుటుంబ సభ్యులను న్యాయస్థానం ముందు హాజరుపరచాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు. బియ్యం మిల్లర్ల వ్యవహారంలో వేల కోట్ల నష్టం జరిగిందన్న ఆరోపణలపై అందరినీ విచారించాల్సి ఉండగా, పెద్దలను వదిలి చిన్న మిల్లర్లను మాత్రమే వేధించడం సరికాదన్నారు. జానయ్యయాదవ్ పై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు అవలంబిస్తున్న తీరును



నిరసనగా త్వరగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళనలు కార్యక్రమాలు చేపడతామని రాము యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో రాంబాబు యాదవ్, గుమ్మడెల్లి పరుశురాములు ,మల్లేష్ యాదవ్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్థిక సహాయం అందజేత



**వలిగొండ: ఆగస్టు 10 ( వార్తావేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన వనగంటి స్వామి చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు. వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో రూ.5000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ టీం సభ్యులు , గ్రామ ప్రముఖులు, గ్రామ యువత పాల్గొన్నారు

## ఎస్ఐ కుమారస్వామి యాదవ్‌కు సన్మానం

**మోటకొండూరు, ఆగస్టు 10(వార్త వేధిక సూర్య :-** మోటకొండూరు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి. కుమారస్వామి యాదవ్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి తదితరులు ఎస్ఐను శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీసరి మల్లారెడ్డి, పైళ్ల దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కుతాడి సురేష్ జన్మదిన వేడుకలు

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 10, వార్త వేదిక సూర్య :**యాదాద్రి భువనగిరి జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్ జన్మదిన వేడుకలను భువనగిరి పట్టణ కేంద్రంలోని అమన్ ఫిట్నెస్ జిమ్‌లో ఘనంగా నిర్వహించారు. అమన్ ఫిట్నెస్ జిమ్ యజమాని అస్లాం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కుతాడి సురేష్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మిత్రులు, సన్నిహితులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుతాడి సురేష్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఆత్మీయంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, జిమ్ సభ్యులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎరుకల సంఘం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. సురేష్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరింతగా రాణించాలని మిత్రులు, అభిమానులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిమ్ సభ్యులు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎనబోయిన జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా నీల శ్రీనివాస్

**యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య:-** భువనగిరి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నీల శ్రీనివాస్ ముదిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన సమావేశంలో ముదిరాజ్ కుల పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి నీల శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



**22న శనివారం పెద్దమ్మ తల్లికి బోనాలు, 23న ఇతర దేవతలకు బోనాలు..**

ఈనెల 22న భువనగిరి పట్టణంలో అన్ని వార్డుల ముదిరాజ్ బంధువులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నట్లు నిర్ణయించారు. 23న వార్డులలోని ఇతర దేవతలకు బోనాలు సమర్పించినట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు కుక్కదువ్వ సోమయ్య, సాదు విజయ్ కుమార్, కొలుపుల వివేకానంద, జంగిటి రవి, పిట్టల బాలరాజు, గుర్రాల శ్రీనివాస్, ఉడుత భాస్కర్, తుమ్మల నాగేష్, గుర్రాల శివ నాగేందర్, కనక బాలరాజు, కొలుపుల నాగరాజు, తుపాకుల సురేష్, చాగంటి సురేష్, శంకర్, జహంగీర్, పిట్టల రాములు, మాటూరి అశోక్, మల్యాల వేణుమాధవ్, సాదు వేణు, వెంకటేష్, రమేష్, చింతకాయల హరీష్, జహంగీర్, ఇండ్ల కృష్ణ పాల్గొన్నారు.

# 31వ వార్డు బంజారా హిల్స్‌లో ఘనంగా తీజ్ పండుగ ప్రారంభం

**- గోర్ బంజారా--లంబాడి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ**

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 10, వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక 31 వ వార్డు బంజారాహిల్స్ లో ఘనంగా తీజ్ పండుగ వేడుకలో పాల్గొన్న వాడు కౌన్సిలర్ ఈ సందర్భంగా సుమయ్య తబస్సుం షఫీక్ అహ్మద్ మాట్లాడుతూ తీజ్ పండుగ అనగానే గోధుమలు, వాటి మొలకలు గుర్తుకు వస్తాయి. బంజారా సంప్రదాయంలో ఎంతో విశిష్టమైన ఈ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

తీజ్ పండుగకు కేవలం ఆధ్యాత్మిక ప్రాధాన్యత మాత్రమే కాకుండా, తరతరాలుగా వస్తున్న గోర్ బంజారా--లంబాడి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించి, భావితరాలకు అందించడంలో కూడా ఎంతో గొప్ప ప్రాధాన్యత ఉంది. పూర్వీకుల నుంచి కొనసాగుతున్న ఆచారాలు, సంప్రదాయాలను నేటి తరం తెలుసుకుని, భవిష్యత్ తరాలు కూడా వాటిని కొనసాగించేలా చేయడం ఈ పండుగ ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి. అలాగే తీజ్ పండుగ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రకృతి పచ్చదనంతో కళకళలాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ తీజ్ పండుగను ప్రతి ఏటా శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. తీజ్ పండుగలో భాగంగా ముందుగా గోధుమలు, శనగలను నానబెట్టి, అనంతరం వాటిని బుట్టల్లో చల్లి మొలకలు వచ్చేలా పెంచడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. ఈ మొలకలను పవిత్రంగా భావిస్తూ తొమ్మిది రోజుల పాటు మహిళలు,



యువతులు భక్తిశ్రద్ధలతో తీజ్ వేడుకలను నిర్వహిస్తారు. అదే విధంగా 31వ వార్డు బంజారా హిల్స్‌లో తీజ్ పండుగకు శ్రీకారం చుడుతూ మొదటి బుట్టలో నానబెట్టిన గోధుమలు, శనగలను చల్లి మొలకల కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. దీంతో తొమ్మిది రోజుల తీజ్ పండుగ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తీజ్ పండుగ బంజారా సమాజంలోని ఐక్యత, భక్తి, ప్రకృతిపై ఉన్న గౌరవం, పూర్వీకుల సంప్రదాయాల పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ పండుగ ద్వారా బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను కాపాడటంతో పాటు వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 31వ మాజీ కౌన్సిలర్ బానోత్ వెంకట్ నర్సింహ నాయక్, ఘుగ్లోత్ వెంకన్న, బానోత్ సంతోష్, నునావత్ మహేందర్, బానోత్ జ్యోతి, బానోత్ లలిత, బానోత్ సరోజ, బానోత్ అనుషా, ఘుగ్లోత్ రాధ, బానోత్ లక్ష్మి, ఘుగ్లోత్ దిండల్, బానోత్ చత్రు, బానోత్ సోమయ్య, బానోత్ భీమా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బాల్యమిత్రులు



**వలిగొండ : ఆగస్టు 10 ( వార్తా వేదిక సూర్య ) :** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బత్తిని వెంకటేష్ తల్లి బత్తిని అంజమ్మ ఈనెల 8న అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి బత్తిని వెంకటేశం బాల్యమిత్రులు రూ.11 వేల రూపాయలు ఆ అర్థిక సాయం అందజేశారు. అలాగే రిటైర్డ్ అయిన పోస్ట్ మాన్ ఎండి సుల్తాన్ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసినారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అంబాల రమేష్, ఎండి రంజాన్ ,వెలిమినేటి వెంకటేశం, వెలిమినేటి సంతోష్ కుమార్, వెలిమినేటి అశోక్ కుమార్, వెలిమినేటి మచ్చ గిరి ,మాటూరి శ్రీకాంత్, మెదుగుల నరేష్ కార్యక్రమంలోఎండి సుల్తాన్ బోగారం అంజయ్య , బత్తిని కర్ణ గౌడ్, బత్తిని యశ్వంత్ గౌడ్ ,బత్తిని సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# మోదీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**- కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాదానికి వ్యతిరేకంగా**

**ఉద్యమించాలి : కొండమడుగు నర్సింహ**

**భువనగిరి/పోచంపల్లి ఆగస్ట్ 10 ,వార్త వేదిక సూర్య :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విబిజి గ్రామీణ జీ చట్టాన్ని రద్దు చేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లు, ప్రతిపాదిత విత్తన సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, జాతీయ ఆహార భద్రత చట్ట సవరణను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో భాగంగా పోచంపల్లి పట్టణంలోని భువనగిరి చౌరస్తాలో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కులకు ఆటంకం కలుగుతుందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకువచ్చిన కొత్త చట్టం వల్ల గ్రామీణ వ్యవసాయ కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారని నర్సింహ పేర్కొన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే ప్రతిపాదిత నూతన విత్తన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రత చట్ట సవరణను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి, తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు కిషన్, ప్రసాదం విష్ణుతో పాటు అందెల జ్యోతి, గూడూరు రాంరెడ్డి, పత్తి బిక్షపతి, వారాల మల్లారెడ్డి, బాబు, ఉపేందర్, శంకర్, స్వామి, సలీం, లింగస్వామి, అరుణ, జయమ్మ, శారద, మనీలా, పద్మ, వసంత, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 83 || మంగళవారం ఆగస్టు, 11, 2026 ||



# యాదాద్రి భువనగిరి

## జాతీయ జెండాను ఆవిష్కరించిన భాజపా నాయకులు



**మోత్కూరు, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులారెడ్డి తన ఇంటి పైన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పాలడుగులో పలుచోట్ల జాతీయ జెండాలను తిరంగా యాత్ర జిల్లా కోబిబి కన్వీనర్ బి. చంద్రశేఖర్, మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, కొణతం నాగార్జున రెడ్డి, పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శులు, జినుకల దశరథ ముదిరాజ్,అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శి తీగల శ్రీధర్ గౌడ్ సోషల్ మీడియా ఇంచార్జ్ నిలిగొండ మత్స్యగిరి యువ మోర్చా మండల అధ్యక్షులు బద్దం మహేందర్ రెడ్డి , కడమంచి సైదులు, నాయిని ఉపేందర్, అల్లం శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ చట్టాలను రద్దు చేయాలి




**వలిగొండ :ఆగస్టు 10 ( వార్తా వేదిక సూర్య ) :** కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జైల్ భరో కార్యక్రమం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం చేపట్టిన రాస్తారోకో సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు, 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని. మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్టలు చేస్తుందన్నారు అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నాయన్నారు భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యవసాయ కార్మిక రైతు వ్యతిరేక బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు కూర శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండే కిష్టయ్య,జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,సిఐటియు గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే నరసింహ, హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు జన్నీ జంగయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్,వివిధ సంఘాల నాయకులు గర్దాసు నరసింహ,భీమనబోయిన జంగయ్య, కొండూరు సత్తయ్య, చేగురి నగేష్,గూడూరు బుచ్చిరెడ్డి,వేముల లక్ష్మయ్య, ఎడవెల్లి ఎల్లయ్య,వేముల చంద్రయ్య,మద్దెల శంకరయ్య,మారయ్య,వేముల అమరేందర్, మైసొల్ల నరేందర్,మారబోయిన ముత్యాలు,వడ్డేమాన్ రవి, నకిరేకంటి మహేందర్,భువనగిరి సాయి, మహేష్,తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**మోత్కూరు, ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య):** కార్మిక,కర్షక,రైతు,పేదల కడుపుకొట్టే జీ రామ్ జీ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం సిఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో భాజాప అధికారంలోకి వచ్చి 12 ఏళ్ల పరిపాలనలో దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల హక్కులపై తీవ్రంగా దాడిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ లాభల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను బలహీన పర్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్ లను తీసుకోచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తూ గ్రామీణ పేదల జీవనోపాదిని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల కూడా కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు ప్రభుత్వం కొనుగోలు గ్యారెంటీ కల్పించాలని, వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టడం అంటే వ్యవసాయ రంగాన్ని నీరుకార్చడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికీ రుణాలు, ఎరువులు విత్తనాలు వంటి సమస్యలపై రైతులు ఆందోళనలో ఉన్నారని, భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మెంట యల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, చేనేత నాయకులు కూరపాటి రాములు, కందుకూరి నర్సింహ్మా, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.




## మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు

- జైలు భరో సందర్భంగా రాస్తారోకో నాయకుల అరెస్ట్

**రామన్నపేట ఆగస్టు 10 (వార్త వేదిక సూర్య) :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు--వ్యవసాయ కార్మిక--కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో జైలు భరో కార్యక్రమం నిర్వహి ంచారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు, సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫల మైందని, వ్యవసాయ రంగంలో సంక్షోభం పెరుగు తున్నప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. రైతులకు రుణభారం తగ్గించి, పంటలకు సమగ్ర మద్దతు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్,, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కందుల హనుమతు,, సీఐటీయూ నాయకులు నకిరకంటి రాము, నాయకులు కల్లూరి నగేష్,మేడబోయిన శ్రీనివాస్,అవనగంటి నగేష్,బావండ్లపల్లి బాలరాజు, మునికుంట్ల లెనిన్, మేడి గణేష్, అప్పం సురేందర్, తాళ్లపల్లి జితేందర్, నాగటి లక్ష్మణ్, శానగొండ వెంకటేశ్వర్లు,బందెల బిక్షం, బుడ్డ ప్రసాద్,పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ ల సభ్యులు బుర్రు అనిల్ కుమార్.

**మోత్కూరు/ అడ్డగూడూరు ఆగస్టు 10 ( వార్త వేదిక సూర్య):** బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బుర్రు అనిల్ కుమార్ కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఐటియు ప్రజాసంఘాల మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్‌ను నోటిఫై చేయడం, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్టానికి సవరణలు వంటి చర్యలకు పూనుకోవడం ద్వారా పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలను తీసుకొస్తోందని విమర్శించారు. కార్మికుల శ్రమను మరింతగా దోచుకునేందుకు పని దినాలను పెంచుతూ, రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటల వరకు పెంచుకునే విధంగా యజమా న్యాలకు స్వేచ్ఛ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 8 గంటల పని, సమ్మె హక్కు, కార్మిక సంఘాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను లేబర్ కోడ్స్ ద్వారా కాలరాస్తున్నారని అన్నారు. కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్‌పై కఠిన ఆంక్షలు విధించడం ద్వారా కార్మికుల సంఘటిత పోరాటాలను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మికవర్గం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు గూడెపు కొమిరెల్లి కందుకూరు లచ్చయ్య, గోపాల స్వామి, చిప్పలపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి వెంకన్న, గజ్జెల్లి రవి,సహాయ కార్యదర్శులు బోడ అంజయ్య , వంగూరు రామలింగయ్య , అల్వాల శంకర్ ,జూటూరి పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్: జిల్లాశంకర్ కోశాధికారి: చేతల రవి. మండల నాయకులు ,సూరారం అంజయ్య, సూరారం మత్స్యగిరి, బి.కిష్టయ్య గ్రామ పంచాయతీ వర్కర్స్ బాలెంల మల్లయ్య,కందుకూరి పద్మ,డప్పు సోమయ్య,ననంబోతు అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ: ఆగస్టు 10 (వార్తా వేదిక సూర్య ) :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుజల దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం భువనగిరి నియోజకవర్గం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం అభివృద్ధి కోసం పనిచేసిన పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి మరియు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, వలిగొండ సింగిల్ విండో మాజీ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మత్స్యగిరిలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, వలిగొండ మాజీ ఎంపిటిసి పల్సం రమేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్, పార్టీ మండల నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి, ఐటిపాముల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ మోటే నరసింహ, లింగరాజుపల్లి సర్పంచ్ బోడిగె లింగస్వామి,మాజీ సర్పంచ్ గంగారం రమేష్, ఆకుల ఎంకన్న, బొడ్డుపల్లి కృష్ణ, ఐటిపాముల ప్రభాకర్, బొల్లు కృష్ణ, సోమనబోయిన సతీష్,సోమనబోయిన రమేష్, నాతల్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు వీరమల్ల బాలేశ్వర్, వలిగొండ మండల నాయకులు పబ్బు స్వామి గౌడ్, శ్రీరాముల నాగరాజు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బలుగూరి నరేష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కూచిమల్ల సుధాకర్, కాసుల పెద్దలు కాశమల్ల శేఖర్ నానమాల ఉప్పలయ్య చెవ్వ వెంకటేశం బూడిద పాపయ్య, కూచిమల్ల నాగేష్, నాగేందర్, పాపయ్య కుమార్ రమేష్ బత్తుల ఆంజనేయులు గుండు శేఖర్ బూడిద రాజు మండల నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**